గుకేశ్‌కు ఓటమి

సింగపూర్ : ప్రపంచ టెస్ చాంపియన్‌షిప్‌లో భారత గ్రాండ్‌మాస్టర్ డి. గుకేశ్ 12వ గేమ్‌లో పరాజయం చవిచూశాడు. ఆదివారం 11వ గేమ్‌లో అద్భుత విజయం సాధించిన గుకేశ్‌కు.. డిఫెండింగ్ చాంపియన్, చైనా గ్రాండ్‌మాస్టర్ డింగ్ లిరెన్ చెక్ పెట్టాడు. గత మ్యాచ్‌లో పూర్తిగా తేలిపోయిన డింగ్ లిరెన్ సోమవారం సరికొత్తగా కనిపించాడు. తొలి ఎత్తు నుంచీ గుకేశ్‌పై ఒత్తిడి పెంచాడు. తెల్ల పావులతో ఎత్తులు వేసిన లిరెన్.. గుకేశ్‌ను కట్టిపడేశాడు. 39 ఎత్తుల్లో ముగిసిన గేమ్‌లో గుకేశ్

12వ గేమ్‌లో డింగ్ గెలుపు

చేతులెత్తేశాడు. దీంతో లిరెన్ రెండో విజయాన్ని నమోదు చేశాడు. దీంతో స్కోరు 6-6తో సమంగా మారింది. ప్రపంచ చాంపియన్‌షిప్‌లో 14 గేములు ఉంటాయి. అప్పటికి ఫలితం తేలకుంటే టైబ్రేకర్లలో విజేతను నిర్ణయిస్తారు.

షమి ఆల్‌రౌండ్ షో

క్వార్టర్‌ఫైనల్లో బెంగాల్

ఆటలు

బెంగళూర్ : స్టార్ పేసర్ మహ్మద్ షమి ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టాడు. గాయం నుంచి కోలుకుని బెంగాల్ తరపున దేశవాళీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీలో ఆడుతున్న మహ్మద్ షమి ఆదివారం జరిగిన ప్రీ క్వార్టర్‌ఫైనల్లో చెలరేగాడు. బెంగాల్ తరపున నం.10 బ్యాటర్‌గా క్రీజులోకి వచ్చిన షమి 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 17 బంతుల్లోనే 32 పరుగులు పిండుకున్నాడు. కరణ్ లాల్ (33), చటర్జీ (28), ప్రదీప్ (30) సైతం రాణించటంతో చండీగఢ్‌తో మ్యాచ్‌లో తొలుత బెంగాల్ 20 ఓవర్లలో 159/9 పరుగులు చేసింది. ఛేదనలో చండీగఢ్ మెరిసినా.. 3 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. సయాన్ ఘోష్ (4/30), మహ్మద్

షమి (1/25) రాణించటంతో చండీగఢ్ 20 ఓవర్లలో 156/9 పరుగులే చేసింది. చండీగఢ్ తరపున మనన్ వోహ్రా (23), రజ్ బవ (32), పర్దీప్ (27), నిఖిల్ (22) రాణించారు.

మంచు కుటుంబంలో విభేదాలు

తనయుడిపై నటుడు మోహన్‌బాబు పోలీసులకు ఫిర్యాదు

హైదరాబాద్: మంచు కుటుంబం లో విభేదాలు తారస్థాయిలో కొనసాగుతున్నాయి. మోహన్‌బాబు, మనోజ్ వేర్వేరుగా పోలీసులను ఆశ్రయించడం గమనార్హం. తన కుమారుడు, నటుడు మనోజ్ , అతడి భార్య మౌనికపై చర్యలు తీసుకోవాలని రాచకొండ కమిషనర్‌కు మోహన్‌బాబు ఫిర్యాదు చేశారు. తన ప్రాణానికి, ఆస్తులకు రక్షణ కల్పించాలని ఫిర్యాదులో ఆయన పోలీసులను కోరారు. అసాంఘిక శక్తులుగా మారిన కొందరి నుంచి రక్షణ కల్పించాలని పేర్కొన్నారు.

నా ఇంటిని ఆక్రమించుకొని బెదిరిస్తున్నారు: మోహన్‌బాబు

"నేను జల్‌పల్లిలో 10 ఏళ్లుగా నివసిస్తున్నా. నాలుగు నెలల కిందట నా చిన్న కొడుకు ఇల్లు వదిలి వెళ్లాడు. మనోజ్ కొందరు సంఘ వ్యతిరేకులతో కలిసి నా ఇంటి వద్ద కలవరం స ష్టించాడు. మనోజ్ తన ఏడు నెలల కుమార్తెను ఇంటి పని మనిషి సంరక్షణలో విడిచిపెట్టాడు. మాదాపూర్‌లోని నా కార్యాలయంలోకి 30 మంది వ్యక్తులు చొరబడి సిబ్బందిని బెదిరించారు. మనోజ్, మౌనిక నా ఇంటిని అక్రమంగా ఆక్రమించుకొని ఉద్యోగులను బెదిరిస్తున్నారు. నా భద్రత, విలువైన వస్తువులు, ఆస్తుల విషయంలో

భయపడుతున్నాను. నాకు హాని కలిగించే ఉద్దేశంతో వారున్నారు. నా నివాసాన్ని శాశ్వతంగా ఖాళీ చేయాలని బెదిరించారు. సంఘ విద్రోహులుగా మారి నా ఇంట్లో ఉన్న వారికి ప్రాణహాని కలిగిస్తున్నారు. చట్టవిరుద్ధంగా నా ఇంటిని స్వాధీనం చేసుకునేందుకు వారిద్దరూ ప్లాన్ చేశారు. నేను 70 ఏళ్లు దాటిన సీనియర్ సిటిజన్‌ని. మనోజ్, మౌనిక, అతడి సహచరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. నా భద్రత కోసం అదనపు సిబ్బందిని కేటాయించండి. నా ఇంట్లో ఎలాంటి భయం లేకుండా గడిపేందుకు రక్షణ కల్పించండి" అని మోహన్‌బాబు ఫిర్యాదులో కోరారు. పహాడీషరీఫ్ పోలీసు స్టేషన్‌లో మనోజ్ ఫిర్యాదు చేశారు.

తనపై దాడి జరిగిందంటూ నటుడు మంచు మనోజ్ పోలీసులను ఆశ్రయించారు.

బీసీసీఐ కార్యదర్శిగా దేవజిత్ సైకియా

తాత్కాలిక బాధ్యతలు అప్పగించిన రోజర్ బిన్నీ

ముంబయి : భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) కొత్త కార్యదర్శి (తాత్కాలిక)గా దేవజిత్ సైకియా నియమితులయ్యారు. బీసీసీఐ కార్యదర్శిగా నవంబర్ 30 వరకు బాధ్యతలు నిర్వర్తించిన జై షా డిసెంబర్ 1 నుంచి ఐసీసీ చైర్మన్‌గా కొనసాగుతున్నారు. అప్పట్నుంచి బీసీసీఐ కార్యదర్శి పదవి ఖాళీగా ఉంది. నిజానికి, జై షా ఐసీసీ చైర్మన్‌గా వెళ్లడం ముందే ఖాయం కావటంతో.. ఈ ఏడాది జరిగిన వార్షిక సర్వ సభ్య సమావేశంలో కొత్త కార్యదర్శిని ఎన్నుకుంటారనే అనుకున్నారు. కానీ బీసీసీఐ ఏజీఎం ఎజెండాలో కార్యదర్శి అంశమే లేదు. దీంతో, బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ తన రాజ్యాంగ అధికారాలను ఉపయోగించుకుని.. దేవజిత్ సైకియాను ఎంపిక చేశారు. బీసీసీఐ నిబంధన 7(1) (డి) ప్రకారం దేవజిత్ సైకియాను బోర్డు కార్యదర్శిగా తాత్కాలికంగా

నియమిస్తున్న రోజర్ బిన్నీ ఆయనకు రాసిన లేఖలో పేర్కొన్నారు.

'ఏదేని స్థానం ఖాళీ అయినప్పుడు ఆ స్థానం భర్తీ అయ్యేవరకు ఆ బాధ్యతలను మరో ఆఫీస్ బేరర్‌కు అప్పగించవచ్చు. బీసీసీఐ రూల్స్ ప్రకారం నాకు సంక్రమించిన అధికారాలతో కార్యదర్శి బాధ్యతలను దేవజిత్ సైకియాకు అప్పగిస్తున్నాను' అని రోజర్ బిన్నీ లేఖలో రాశారు. వచ్చే ఏడాది సెప్టెంబర్‌లో బీసీసీఐ ఏజీఎం జరుగుతుంది. అప్పటివరకు దేవజిత్ సైకియా బీసీసీఐ తాత్కాలిక కార్యదర్శిగా కొనసాగే అవకాశం ఉంది. ప్రత్యేక సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేసి సైతం కార్యదర్శిని ఎన్నుకునే అవకాశం ఉన్నప్పటికీ.. బీసీసీఐ తాత్కాలిక కార్యదర్శితోనే కొనసాగేందుకు మొగ్గుచూపుతుంది. దేవజిత్ సైకియా అస్సాం రాష్ట్ర ప్రభుత్వం అడ్వకేట్ జనరల్‌గానూ కొనసాగుతున్నారు.

దక్షిణాఫ్రికాదే సిరీస్

రెండో టెస్టులో శ్రీలంకపై గెలుపు

పోర్ట్‌ఎలిజబెత్ : శ్రీలంకపై దక్షిణాఫ్రికా ప్రతీకార విజయం సాధించింది. రెండు టెస్టుల్లోనూ లంకేయులను ఓడించి సొంతగడ్డపై సత్తా చాటింది. బ్యాటర్లు, బౌలర్లు సమిష్టిగా మెరవటంతో రెండో టెస్టులో శ్రీలంకపై 109 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా విజయం సాధించింది. రెండు మ్యాచుల టెస్టు సిరీస్‌ను 2-0తో సొంతం చేసుకుంది. 348 పరుగుల ఛేదనలో శ్రీలంక 238 పరుగులకు కుప్పకూలింది. కెప్టెన్ ధనంజయ డిసిల్వ (50), కమిండు మెండిస్ (35), ఎంజెలో మాథ్యూస్ (32), దినేశ్ చండిమాల్ (29), కుశాల్ మెండిస్ (46) మెరిసినా.. శ్రీలంక గెలుపు గీతకు దూరంగానే ఉండిపోయింది. 69.1 ఓవర్లలో లంకేయుల కథ ముగిసింది. స్పిన్నర్ కేశవ్ మహరాజ్ (5/76) ఐదు వికెట్ల

మాయజాలం ప్రదర్శించాడు.

లగడపాటి శ్రీధర్ డబుల్ ధమాకా

జివికె ఆల్ ఇండియా సీనియర్ టెన్నిస్ టోర్నమెంట్

హైదరాబాద్ : తెలుగు సినీ నిర్మాత, ఔత్సాహిక టెన్నిస్ క్రీడాకారుడు లగడపాటి శ్రీధర్ డబుల్ ధమాకా చూపించాడు. మూడు రోజుల పాటు ఉత్సాహంగా సాగిన జివికె ఆల్ ఇండియా సీనియర్ టెన్నిస్ టోర్నమెంట్ (ఐఎఎస్‌టీఏ)లో లగడపాటి శ్రీధర్ పురుషుల సింగిల్స్‌తో పాటు డబుల్స్‌లోనూ విజేతగా నిలిచాడు. ఆదివారం ఎల్బీ స్టేడియంలోని శాట్ టెన్నిస్ కాంప్లెక్స్‌లో జరిగిన ఫైనల్స్‌లో శ్రీధర్ రెండు విభాగాల్లోనూ టైటిల్స్ సొంతం చేసుకున్నాడు. మెన్స్ (55 ప్లస్) డబుల్స్ ఫైనల్లో ఆర్ఎన్ రమేశ్, పాల్ మనోహర్‌లతో మ్యాచ్ వర్షం కారణంగా సాగలేదు. దీంతో ఇరువురినీ సంయుక్త విజేతలుగా ప్రకటించారు. మెన్స్ సింగిల్స్‌లోనూ ఆర్ఎన్ రమేశ్‌తో మ్యాచ్‌కు వర్షం ఆటంకం కలిగించింది. ఆర్ఎన్

రమేశ్‌తో కలిసి శ్రీధర్ టైటిల్‌ను పంచుకున్నారు. గత ఏడాది ఐఎఎస్‌టీఏలో చాంపియన్‌గా నిలిచిన శ్రీధర్.. వరుసగా రెండోసారి ఇక్కడ టైటిల్ నిలబెట్టుకున్నాడు.

మహ్మద్ సిరాజ్‌కు జరిమానా

ట్రావిశ్ హెడ్‌కు ఐసీసీ హెచ్చరిక

అడిలైడ్ : బోర్డర్ గవాస్కర్ రెండో టెస్టులో వాతావరణాన్ని వేడెక్కించిన భారత పేసర్ మహ్మద్ సిరాజ్, ఆసీస్ బ్యాటర్ ట్రావిశ్ హెడ్‌లపై ఐసీసీ క్రమశిక్షణ నియమావళీ కొరడా ఝుళిపించింది. పింక్ బాల్ టెస్టులో శతకబాదిన ట్రావిశ్ హెడ్‌ను అవుట్ చేసిన అనంతరం మహ్మద్ సిరాజ్ దూకుడుగా ప్రవర్తించాడు. ఇదే సమయంలో ట్రావిశ్ హెడ్ సైతం నోటికి పని చెప్పాడు. అంతకుముందు సైతం ఈ ఇద్దరు కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. దీంతో మ్యాచ్ రిఫరీ రంజిత్ సిరాజ్ మ్యాచ్ ఫీజులో 20 శాతం కోత విధించగా.. ట్రావిశ్ హెడ్‌కు అధికారిక హెచ్చరిక జారీ చేశాడు. దీనికి తోడు ఇద్దరు ఆటగాళ్లకు ఒక్కో డీ మెరిట్ పాయింట్ అందించాడు. బ్యాటర్‌ను అవుట్ చేసిన అనంతరం దురుసుగా ప్రవర్తించినందుకు

సిరాజ్‌కు.. మ్యాచ్‌లో మరో ఆటగాడితో అభ్యంతరకరంగా ప్రవర్తించినందుకు హెడ్‌పై ఆన్ ఫీల్డ్ అంపైర్లు క్రిస్, రిచర్డ్ సహా థర్డ్ అంపైర్ కెటిల్‌బోరో, ఫోర్త్ అంపైర్ ఫిలిప్ గిలెస్పీలు ఫిర్యాదు చేశారు. మ్యాచ్ రిఫరీ ముందు సిరాజ్, హెడ్ తమ పొరపాటును అంగీకరించారు. దీంతో ఈ అంశంలో ఎటువంటి విచారణకు అవకాశం లేదు.

రష్యాలో అసద్‌కు ఆశ్రయం

- స్పష్టం చేసిన క్రెమ్లిన్
- సిరియా సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతను గౌరవించాలి : చైనా

మాస్కో : సిరియా మాజీ అధ్యక్షుడు బషర్ అసద్‌కు రష్యా ఆశ్రయం కల్పించింది. అధ్యక్షుడు పుతిన్ స్వయంగా దీనికి ఆమోదం తెలిపారని క్రెమ్లిన్ (రష్యా అధ్యక్ష భవనం) ప్రకటించింది. రాజకీయ ఆశ్రయం కల్పించాలన్న అసద్ అభ్యర్థనకు రష్యా అధ్యక్షుడు పుతిన్ స్వయంగా ఆమోద ముద్ర వేశారని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ సోమవారం వెల్లడించారు. ప్రస్తుతానికి

(ఫైల్)

ఈ నేతల మధ్య ఎలాంటి సమావేశం లేదని స్పష్టం చేశారు. అసద్ ఆచూకీ గురించి వివరాలు చెప్పేది కూడా ఏమీ లేదన్నారు. అసద్‌కు రాజకీయ ఆశ్రయం ఎలా లభించిందని ప్రశ్నించగా ఇటువంటి నిర్ణయాలు దేశాధినేత జోక్యం లేకుండా జరగవని, ఇది పుతిన్ సొంత నిర్ణయమని చెప్పారు. సిరియాలోని రష్యా మిలటరీ స్థావరాల భవితవ్యం గురించి ప్రశ్నించగా దాని గురించి ఇప్పుడే మాట్లాడడం తొందరపాటు అవగలదని పెస్కోవ్ వ్యాఖ్యానించారు. ఈ స్థావ రాల గురించిన చర్చలు సిరియా కొత్త నేతలపై ఆధారపడి వుంటుందన్నారు. ప్రస్తుతం అక్కడ అస్థిరత నెలకొంద న్నారు. సిరియాలో అకస్మాత్తుగా తలెత్తిన పరిణామాలు రష్యా సహా యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురి చేశాయన్నారు. ఎవరైతే అధికారంలో వున్నారో వారితో చర్చలు జరిపేందుకు ఇంకా సమయముందన్నారు. తమకు కూడా దేశంలోని దౌత్య కార్యాలయాలను అస్థిరపరిచే ఆలోచన లేదని సిరియా ప్రతిపక్ష బలగాలు స్పష్టం చేశాయి.

మాజీ సర్పంచుల అరెస్టు

- ఖండించిన మాజీమంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తమ పెండింగ్ బిల్లులు విడుదల చేయించేందుకు అసెంబ్లీలో మాట్లాడాలని మంత్రులు, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు ఇచ్చేందుకు సర్పంచుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం అసెంబ్లీకి బయలుదేరిన మాజీ సర్పంచులను సిటీ కమిషనరేట్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. వారిని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు సందర్భంగా జేఏసీ అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజా పాలనలో మంత్రులకు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందజేయాలనే ఉద్దేశంతో శాంతియుతంగా వెళ్తుంటే తమను ఎక్కడిక్కడ అరెస్టు చేయడం బాధాకర మన్నారు. నిర్బంధాలతో, అరెస్టులతో సర్పంచుల ఉద్యమాలు ఆపలేరని స్పష్టం చేశారు. తమకు రావాల్సిన పెండింగ్ బిల్లుల పై అసెంబ్లీ సమావేశంలో చర్చించి తమకు అండగా నిలవాలని ఎమ్మెల్యేలను కోరారు. ప్రతిరోజు ఆందోళన కార్యక్రమా లుంటాయని ప్రకటించారు. నిరసన కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య, ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, మధు, మల్లయ్య, సుభాష్ గౌడ్, జయలక్ష్మి, శారద, కుమార స్వామి తదితరుల పాల్గొన్నారు. సర్పంచుల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మ రెడ్డిని తెల్లవారుజామునే ముందస్తుగా అరెస్టు చేసి ఐఎస్ సదన్ పీఎస్‌కు తరలించారు. మండ లాల్లో ఎక్కడికక్కడ మాజీ సర్పంచులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

మాజీ సర్పంచులకు ఇచ్చే గౌరవం ఇదేనా?

పెండింగ్ బిల్లులు చెల్లించాని కోరుతూ, మంత్రులకు వినతి పత్రాలు ఇచ్చేందుకు వస్తున్న మాజీ సర్పంచుల సంఘం నాయకులను, మాజీ సర్పంచులను ఎక్కడిక్కడ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఏడాదిగా మాజీ సర్పంచులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుండటం దుర్మార్గమని పేర్కొన్నారు. ఉత్తమ గ్రామాలకు తెలంగాణ కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిందంటే, ప్రధాని అవార్డులు, పంచా యతీ అవార్డులు సాధించిందంటే అందులో సర్పంచుల పాత్ర కీలకమని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి కృషి చేసిన మాజీ సర్పంచులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. బడా కాంట్రాక్టర్లకు వందల కోట్ల రూపాయల బిల్లులు చెల్లిస్తున్న రాష్ట్ర సర్కారుకు మాజీ సర్పంచులకు ఇవ్వడానికి ఎందుకు చేతులు రావడం లేదని నిలదీశారు. సీఎంగానీ, పంచాయతీ శాఖ మంత్రిగానీ మాజీ సర్పంచులను చర్చలకు పిలవాలనీ, వారి పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

భారత్ నౌకాదళంలోకి ఐఎన్ఎస్ తుశీల్

న్యూఢిల్లీ : భారత నౌకాదళంలోకి స్టీల్త్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ తుశీల్ ప్రవేశించింది. రష్యాలోని కాలినిన్‌గ్రాడ్ నౌకాశ్రయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో భారత రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు రష్యా అధికారులు ఈ యుద్ధనౌకను అప్పగించారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ 'ఆత్మ నిర్భర్ భారత్'కు రష్యా సంపూర్ణ మద్దతు ఇవ్వడం రెండు దేశాల మధ్య వున్న స్నేహబంధానికి మరొక ముఖ్యమైన ఉదాహరణ' అని అన్నారు. ఐఎన్ఎస్ తుశీల్‌తో సహా అనేక నౌకల్లో మేడ్ ఇన్ ఇండియా కంటెంట్ నిరంతరం పెరుగుతుందని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, స్పేస్ ఎక్స్‌ప్లోరేషన్, కౌంటర్ టెర్రరిజం వంటి రంగాల్లో పరస్పర నైపుణ్యాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా భారత్-రష్యాలు నూతన సహకార యుగంలోకి ప్రవేశిస్తాయని తెలిపారు.

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK)

తార్నాక బ్రాంచ్: నెం. 12-13-416/1, 3వ అంతస్తు, మణి మాన్షన్, స్ట్రీట్ నెం.1, తార్నాక, హైదరాబాద్ - 500017, టెలి నెం. 040-27005553, మొబైల్: 7625079156.

అనుబంధం- IV-A (నిబంధన 9 (1) చూడుము)

స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9 (1)కి సంబంధించిన నిబంధనతో పాటు ఆర్థిక ఆస్తుల భద్రత మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ అమలు చట్టం, 2002 కింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదువ పెట్టిన క్రింద తెలిపిన స్థిరాస్తిని **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్, తార్నాక బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి **భౌతికంగా స్వాధీనం** చేసుకొని **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్**కు చెందిన బకాయి మొత్తమును ఋణగ్రహీతలైన **శ్రీ హరి సాయి అవినాష్ కుమార్ శాస్త్రి (రుణగ్రహీత)** మరియు **శ్రీ హరి నాగ బాలాజీ శాస్త్రి (హామీదారు)**ల నుండి **తేది: 09-12-2024** నాటికి భవిష్య వడ్డీ మరియు ఇతర చార్జీలతో కలుపుకొని **రూ.26,88,188/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల ఎనభై ఎనిమిది వేల నూట ఎనభై ఎనిమిది మాత్రమే)** వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తిని **"ఎక్కడ ఎలా ఉన్నదో, ఏది ఎలా ఉన్నదో మరియు ఏదైతే ఎలా ఉన్నదో అది అలానే"** ప్రాతిపదికన **తేది: 30-12-2024న** అమ్ముటకు నిర్ణయించడమైనది. సదరు ఆస్తి యొక్క **రిజర్వు ధర రూ.27,50,000/- (రూపాయలు ఇరవై ఏడు లక్షల యాభై వేలు మాత్రమే)** మరియు **ధరావతు సొమ్ము రూ. 2,75,000/- (రూపాయలు రెండు లక్షల డెబ్బై ఐదు వేలు మాత్రమే)** గా నిర్ణయించడమైనది.

స్థిరాస్తి వివరణ:

తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, కీసర మండలం, నాగారం మున్సిపాలిటీ క్రింద, నాగారం గ్రామం వద్ద గల సర్వే నం.312, 313 & 314eలో గల ఫ్లాట్ నం.07, 08 & 09లలో గల "చెరిష్మా హైట్స్"లోని రెండవ అంతస్తులో నివాసిత ఫ్లాట్ నం. 203 యొక్క సూపర్ బిల్టప్ ఏరియా 950 చ.అ.లు మరియు దాని అవిభాజ్యపు వాటా భూమి యొక్క విస్తీర్ణం 26 చ.గ.లు లేదా 21.73 చ.మీ.లు (మొత్తం 645.82 చ.గ.లు లేదా 539.90 చ.మీ.)లతో పాటుగా కామన్ ఏరియాలు మరియు పార్కింగ్ కలుపుకొని ఉన్న యావదాస్తి. **సరిహద్దులు: భూమికి గల సరిహద్దులు: ఉత్తరం:** ఫ్లాట్ నం.06, **దక్షిణం:** ఫ్లాట్ నం.10, **తూర్పు:** ఫ్లాట్ నం.లు 16, 15 & 14, **పశ్చిమం:** 40' వెడల్పు రోడ్డు. **ఫ్లాట్ నం.203కి గల సరిహద్దులు: ఉత్తరం:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** కారిడార్ & స్టైయిర్‌కేస్, **తూర్పు:** ఫ్లాట్ నం. 204, **పశ్చిమం:** ఓపెన్ టు స్కై **తెలిసిన తాకట్టు రుణ భారాలు: లేవు**

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనలను అధికారిక వెబ్‌సైట్ **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ (https://www.canfinhomes.com/SearchAuction.aspx)** వద్ద లభించును.

ఇ-వేలంలో పాల్గొనడంకోసం **www.bankeauctionwizard.com** రెఫర్ చేయండి.

తేది: 09-12-2024, ప్రదేశం: తార్నాక సం/- అధీకృత అధికారి, కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ఫ్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం.క్యూ2, ఆరం క్యూపార్క్, జెన్ 4/1, టిటిసి, థానె బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవి ముంబయి-400710.

డిమాండ్ నోటీసు

ఏదైతే, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు, **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తెలిసినది, (శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో అమల్గామేట్ చేయబడినది, తర్వాత (శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును (శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) నుండి ఆర్థిక సహాయం పొందియున్నారు. మా నుండి వారు ఆర్థిక సహాయం పొందారని మేము ప్రకటిస్తున్నాం, రుణగ్రహీతలు/హామీదారులు సదరు వాయిదా తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో పలుమార్లు డిఫాల్టి గావింపబడినారు. అందుకుగాను **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి కోరికపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన మార్గదర్శకాలు/ఆదేశాలను అనుసరించి సదరు ఖాతా అనునది నాన్-పెర్ఫామింగ్ అసెట్‌గా వర్గీకరించబడినది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, దిగువ పేర్కొన్న సదరు తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేసి, SARFAESI **చట్టం, 2002**లోని సెక్షన్ 13(2) క్రింద సదరు నోటీసులు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా చెల్లించు తేదీ వరకు ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలు మొ॥వాటితో నోటీసులో పేర్కొనబడిన మొత్తాలపై కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డతోపాటు నోటీసుల్లో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా దిగువ రుణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారులను కోరబడినది. వారు గతంలో తెలిసిన చిరునామాలపై నోటీసులు జారీచేయబడినవి. కానీ, అవి వారికి బట్వాడా కాకుండా తిరిగి వచ్చినవి మరియు దానికి సంబంధించి బహిరంగ ప్రకటన రూపంలో ఇందు మూలంగా తెలియజేయబడుచున్నది. సెక్యూర్డ్ అసెట్స్ విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్(8) యొక్క నియామాలపై రుణగ్రహీతలు శ్రద్ధ వహించాలని ఆహ్వానిస్తున్నాం.

క్ర. నం.	రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు	ఎన్‌పిఏ తేది 08-07-2024 డిమాండ్ నోటీస్ తేది 29-11-2024 బకాయిపడ్డ మొత్తం Rs.45,44,619/ రుణం మొత్తం Rs.25,00,000/-
1	**1) అశ్వక్ నాయక్, తండ్రి : సమ్మద్ నాయక్,** వయసు : 43 ఏళ్లు, వృత్తి: రేమండ్స్ షోరూం, నివాసం : ఇ. నెం. 18-8-192/8/92, సంతోష్‌నగర్, మిధానీ ×రోడ్ సర్కిల్, ఫీసలబండ, సైదాబాద్ (మం.), హైదరాబాద్-500059., **2) జీనత్ బేగమ్, భర్త :అశ్వక్ నాయక్,** వయసు : 36 ఏళ్లు, వృత్తి: గృహిణి, నివాసం : ఇ. నెం.18-8-192/8/92, సంతోష్‌నగర్, మిధానీ ×రోడ్ సర్కిల్, ఫీసలబండ, సైదాబాద్ (మం.), హైదరాబాద్-500059 ., **3) ఎండి. సాహిర్ నాయక్, తండ్రి : షబ్బీర్ నాయక్,** వయసు : 26 ఏళ్లు, వృత్తి: ఫ్యాబ్రిక్స్ వ్యాపారం, నివాసం : ఫ్లాట్ నెం. 13, హఫీజ్‌బాబానగర్, ఒమర్ కాలనీ, బండ్లగూడ, హైదరాబాద్ -500005.,**4) ఎండి. ఆసీఫ్ నాయక్, తండ్రి : సమ్మద్ నాయక్,** వయసు : 48 ఏళ్లు, వృత్తి: ఫ్యాబ్రిక్స్ వ్యాపారం, నివాసం : ఇ. నెం. 18-8-192/8/92, సంతోష్‌నగర్, మిధానీ ×రోడ్ సర్కిల్, ఫీసలబండ, సైదాబాద్ (మం.), హైదరాబాద్-500059., ...రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధ వారసులు.	

**సెక్యూర్డ్ అసెట్స్ యొక్క ఆస్తి చిరునామా : CDNGRTF2401080006- స్థిరాస్తి యొక్క వివరణ:- ఆస్తి యొక్క షెడ్యూల్ -ఎ : (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 11726